


## తేడాలు కనిపెట్టండి

- పచ్చని గుడిలో ఎరుపు రత్నాలు?
  **- దానిమ్మ గింజలు**
- చెయ్యని కుండ!
  పొయ్యని నీరు!!?
  **- కొబ్బరి కాయ**
- నాలో దేశాలు ఉంటాయి కానీ మనుషులు ఉండరు. సముద్రాలు ఉంటాయి కానీ నీళ్లు ఉండవు. రోడ్లు ఉంటాయి కానీ వాహనాలు నడవవు. ఎవరు నేను?
  **- ప్రపంచ పటం**

## పెద్దల మాట



**పిల్లలు తల్లిదండ్రులు లేకుండా ఉండొచ్చు. కానీ.. నేనో, మీరో ఉన్నంతవరకు అనాథలుగా మిగిలి ఉండరాదు.**
**- మదర్ థెరిసా**

## దారి చూపండి



**కింద ఉన్న తేనెటీగ.. తేనెతెట్టెను చేరే దారి చూపండి.**

## టంగ్ ట్విస్టర్స్

Six sticky skeletons

## అమర్చండి



W O C

**బొమ్మ ఆధారంగా అక్షరాలను సరైన క్రమంలో అమర్చండి.**

## తెలుగు కథ

# దేవుణ్ని

... ✍ పత్తిపాక మోహన్

మన తిక్క శంకరయ్య ఒకపారి పోరుగూరికి వోయిండు. ఆడ ఆ ఊరి పటేలు ఇంట్ల లగ్గమైతంది. ఈడు కూడా సుట్టాలతోని తాగుకుంట, తినుకుంట మస్తు కుషీగున్నడు. అచ్చినోళ్లందరికీ ఒగలకొగలకు మాటలు గలిశినయి. అంతట్లకే మానోడు లేసి.. ''నేను మనుసులల్ల దేవుణ్ని!'' అంట గట్టిగ ఒర్రిండు. ఈనసొంటోడే ఆడ ఇంకోడు ఉన్నడు. ''అయితే నీ ఇచ్చిత్రాలు సూయించు!'' అంట అన్నడాడు. ''నాకు మాయి మంత్రాలు తెలుసు!' అంట మల్లన్నడు మనోడు. ''అయితే చూపియ్యి!'' అంట ఇంకోడన్నడు. ''మీరందరు ఏమనుకుంటుండ్రో గూడ నేను జెప్పుత!'' అంట అన్నడు మన తిక్క శంకరయ్య. ''ఏ ఒర్రకు.. ముందుగాల మేమేం అనుకుంటున్నమో జెప్పు! లేకుంటే నీ ఈపు ఇమానం మోత మోగుద్ది!'' అంట అందరు ఒక్కపారే గద్దరిచ్చిండ్రు. మనోడు తిరంగలేసి.. ''నాకెరుకే.. నేను అవద్దాలు జెబుతున్ననని మీరంత అనుకుంటుండ్రు గదా! సూడు.. నాకు మీ మనసుల్ల ఉన్నది తెలిశింది!'' అనుకుంట ఆడికెళ్లి లేశివోయిండు.



## మీకు తెలుసా?

ఆండ్రాయిడ్ అంటే.. 'మగ రోబో' అని అర్థం. ఈ సాఫ్ట్‌వేర్ లోగోపై రోబో బొమ్మను చూసే ఉంటారు కదా! ఇక ఆడ రోబోకూ ఓ పేరుంది. అదే.. గైనాయిడ్. ఈ పేరుతోనూ కొన్ని సాఫ్ట్‌వేర్‌లు అందుబాటులో ఉన్నాయి.



## పద్యం - జ్ఞానం

**మిరెము గింజ చూడ మీఁద నల్లగనుండు**
**కొఱికి చూడ లోనచుఱుకు మనును**
**సజ్జనులగువారి సార మిట్లుండురా**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** మిరియం గింజ పైకి చూసినప్పుడు నల్లగా ఉంటుంది. కానీ, కొరికి చూస్తే కారంగా, మంటగా ఉంటుంది. అలాగే, మంచివాడు పైకి చూడటానికి ఎలాంటి అలంకారాలు లేకుండా ఉంటాడు. అయినా.. లోపలి హృదయంలో మాత్రం మేధాసంపత్తిని కలిగి ఉంటాడు.